
**కథ**

# ఎప్పుడూ ఓ మెట్టు కిందే!

జి. సరస్వతి

''నేను అమెరికా నుంచి వచ్చే వరకు ఆగలేకపోయావా బంగారుకొండా? నేను నీకు వెల్‌కం చెప్పాలనుకుంటే నువ్వే స్పీడుగా వచ్చేసి ప్లెజెంట్ సర్‌ప్రైజ్ ఇచ్చావే!'' అంటూ పది రోజుల క్రితం పుట్టిన కొడుకుని ముద్దులాడుతున్న భర్తను మురిపెంగా చూసింది ఉమ.

''ఆ రోజు ఫోను చెయ్యగానే మీ ఫ్రెండు శివానంద్, అతని భార్య కమల వచ్చి ఎంతో సాయం చేశారండీ! వాళ్లు రాకపోతే చాలా ఇబ్బంది అయి



ఉండేది'' అంది ఉమ.

''అంత దూరం నుంచి వాళ్లనెందుకు రప్పించారు? మన బిల్డింగులో ఉన్న వాళ్లెవరూ మీకు పనికి రాలేదా?'' అన్నాడు సురేష్ చిరాకు పడుతూ. ఉమ చిన్నబోయింది.

''ఎందుకురా అలా కసురుకుంటావు? ఉదయం పది గంటల వేళప్పుడు నొప్పులు ప్రారంభమయ్యాయి. బిల్డింగులో ఉన్న ఆడామగా అందరూ ఉద్యోగాల మీద బైటకు వెళ్లిపోయారు. అందుకే శివానంద్‌కు ఫోను చేయవలసి వచ్చింది. వెంటనే టాక్సీతో వచ్చి ఆసుపత్రికి తీసుకొని వెళ్లారు. ఉమను, బాబును, నన్ను మళ్లీ ఇంటికి చేర్చేదాక ఎంత సాయం చేశారో! మంచివాళ్లకే కష్టాలన్నట్లు శివానంద్‌కి ఉద్యోగం లేదుట. ఎన్ని బాధలు పడుతున్నారో'' అంది తల్లి పార్వతి.

''వాళ్లు పడుతున్న బాధల గురించి నీ దగ్గర ఏకరువు పెట్టాడా?''

''వాళ్లా ఊసే ఎత్తలేదురా? ఉమ నాతో చెప్పింది'' అంది పార్వతి. అవసరంలో ఆదుకున్న స్నేహితుడి మీద కొడుక్కి కోపమెందుకో ఆమెకు అర్థం కాలేదు.

సురేష్ మనసు చికాకుగా అయిపోయింది. శివానంద్ సాయం చేశాడనే నిజం చేదు మాత్ర లాగా మింగుడు పడకుండా అతన్ని ఇబ్బంది పెట్టసాగింది.

★ ★ ★

సురేష్, శివానంద్ ఒకే ఊళ్లో పుట్టి పెరిగారు. క్లాస్‌మేట్స్. ఇంజనీరింగు చదివేటప్పుడు రూమ్మేట్లు కూడా అయ్యారు. సురేష్ ఎక్కువగా ఎవరితో కలిసేవాడు కాదు.

శివానంద్ మాత్రం తోటి స్టూడెంట్స్‌కు డౌట్లు క్లియర్ చేయటం, ఎవరికైనా అనారోగ్యం కలిగితే మందు మాకు చూడటం చేస్తూ ఏ అర్థరాత్రికో రూముకు చేరుకునే వాడు. ఫ్రెండ్స్ శివానంద్‌ను పరోపకారి పాపన్న అని ప్రేమగా, సరదాగా పిలుచుకునే వారు.

''ఒక చేత్తో సాయం చేస్తాడు. రెండో చేత్తో సాయం అడుగుతాడు. లేకపోతే వాళ్ల నాన్న బొటాబొటీగా పంపే డబ్బు ఎలా సరిపోతుంది?'' అనేవాడు సురేష్ తన క్లోజ్ ఫ్రెండ్స్‌తో.

కానీ శివానంద్ ఎప్పుడూ ఎవరినీ సాయం అడగలేదని, తనకు స్కాలర్‌షిప్ డబ్బు వచ్చినప్పుడు ఎవరైనా అడిగితే పదీ పాతికా సర్దేవాడని ఫ్రెండ్స్ చెప్పినప్పుడు ఖండించలేక లోలోపల రుసరుసలాడిపోయాడు.

దీక్షగా చదివినట్లు కనబడకపోయినా శివానంద్‌కు తన కంటే ఎక్కువ మార్కులు రావటంతో ఓర్వలేనితనం పట్టుకుంది సురేష్‌కి.

ఇద్దరికీ ఒకే కంపెనీలో ఉద్యోగాలు వచ్చాయి. రామేశ్వరం వెళ్లినా శనేశ్వరం తప్పనట్లు వీడికీ ఇక్కడే ఉద్యోగం

రావాలా?' అని లోలోపల వి క్కున్నాడు సురేష్. చదువుకునే రోజుల్లో లాగే ఆఫీసు కూడా శివానంద్ పాపులర్గా ఉండడం సురేష్కు కన రగా ఉండేది.

లక్షల కట్నాలిస్తామంటు వచ్చిన వాళ్లని కాదని తన లాగ మధ్యతరగతికి చెందిన క లను పెళ్లి చేసుకున్నాడు శివానంద్.

'తన గురించి అందరు గొప్పగా చెప్పుకోవాలని కట్నం తీసుకోకుండా పెళ్లి సుకున్నాడు. కానీ చెల్లెలి పెళ్లి కట్నం ఇవ్వకుండా చెం య్యలేడు కదా! డబ్బెక్కడి నుంచి వస్తుంది?' అనుకున్నా సురేష్.

కానీ తను పెళ్లి చేసుక న్న ఆర్నెలలకు చెల్లెలికి చక్కని సంబంధం కుదిర్చి ఘ నంగా పెళ్లి చేసి పంపాడు శివానంద్. 'మామగారి దగ్గర రహస్యంగా డబ్బు గుంజి ఉంటాడు' అనుకొని తన అ చ నను సమర్థించుకున్నాడు సు ష్.

ప్రమోషన్ లిస్టులో తన రు మొదట ఉండటానికి, శివా ంద్ పేరు అడుగున పడిపోవట నికి శాయశక్తులా కృషి చేసి సఫలీ తు డయ్యాడు. ''సురేష్తో టు నీక్కూడా ప్రమోషను వచ్చి ంటే బాగుండేది శివానంద్'' అ రు అతన్ని అభిమానించే మిత్రుల.

''నాకు ప్రాప్తం లేదు. అ సుకే రాలేదు'' అని శివానంద్ గ్గా అనేశాడు. ప్రాప్తం లేకుండా చే ది తనే అన్న గిల్టీ ఫీలింగు సురే ను చాలా రోజుల వరకు వెంట డు తూనే ఉంది.

★ ★ ★

మంచి ఆఫర్ అని సురేష్ త కంపెనీ విడిచి పెట్టి కొత్త పె నీలో చేరాడు. కంపెనీ పని ద తరచుగా అమెరికా వెళ్లి వ స్తూ ఉండేవాడు. త్రీ బెడ్రూం ట్ కొని ఘనంగా గృహప్రవేశం చేశాడు.

''శివానంద్ లే ఆఫ్ అయాడు కదా! కారు కూడా అమ్మేశాడని విన్నాను. పిలిస్తే ఏదో ఒక గిఫ్ట్ పట్టుకొని వస్తాడు. ఉద్యోగం పోయి కష్టాలు పడుతున్న వాడిని పిలిచి వ్యయప్రయాసలకు గురిచేయడమెందుకని పిలవలేదు'' అని ఫ్రెండ్స్తో చెప్పాడు సురేష్. ఉద్యోగం లేని శివానంద్ తన భాగ్యాన్ని చూసి అసూయపడతాడని, అది తనకు క్షేమం కాదని భావించి అతన్ని పిలవలేదనే నిజం సురేష్ మనసుకే తెలుసు.

ఉమ తొలిసారిగా నెల తప్పింది. సదుపాయాలు సరిగా ఉండవని ఉమను పుట్టింటికి పంపలేదు సురేష్. ఉమకు ఏడవ నెల నడుస్తూ ఉండగా సురేష్ ఆఫీసు పని మీద అమెరికా వెళ్లవలసి వచ్చింది. తల్లిని రప్పించి ఉమకు తోడుగా ఉంచాడు. లేడీ డ్యాక్టరు ఇచ్చిన డేటుకు వారం ముందుగా వచ్చేస్తానని చెప్పి వెళ్లిపోయాడు. కానీ ఉమకు అనుకోకుండా ముందే నొప్పులు రావటం, ఆ టైములో బిల్డింగ్లో ఉన్న వాళ్లు అందుబాటులో లేకపోవటంతో శివానంద్ సహాయం కోరవలసి వచ్చింది.

★ ★ ★

''హాయ్ సురేష్! అమెరికా నుంచి ఎప్పుడొచ్చావు? ఉమ, బాబు బాగున్నారా?'' అంటూ తలుపుతీసి సురేష్ను ఆహ్వానిస్తూ కుశలమడిగాడు శివానంద్.

''అంతా బాగానే ఉన్నారు శివా! ఉమ పురిటి టైములో నువ్వు కొంత డబ్బు ఖర్చు పెట్టావు కదా! ఆ డబ్బు ఇచ్చి వెళ్దామని వచ్చాను'' పొడిగా అంటూ డబ్బు పెట్టిన కవరును శివానంద్ చేతిలో పెట్టబోయాడు సురేష్.

''ఉమ నా చెల్లెలు లాంటిది సురేష్. ఆమె కోసం పెట్టిన ఖర్చు తీసుకుంటానా? వద్దు'' అంటూ సున్నితంగా తిరస్కరించాడు శివానంద్.

'వీడేదో పెద్ద సాయం కోరే ఉద్దేశంతోనే ఈ డబ్బును వద్దన్నాడేమో! నా కంపెనీలో ఉద్యోగం వేయించే ప్రయత్నం చెయ్యమని అప్లికేషను ఇస్తాడు కాబోలు! కుదరదని ముందే చెప్పెయ్యాలి' అనుకున్నాడు సురేష్.

''మా కంపెనీలో నీకు ఉద్యోగం వేయిద్దామన్నా ఖాళీలు లేవంటున్నారు శివా'' అన్నాడు.

కమల రెండు కప్పులతో పాయసం తెచ్చి ఇద్దరికీ ఇచ్చింది.

''ఏమిటి విశేషం? మీ అబ్బాయి పుట్టినరోజా?'' అని అడిగాడు సురేష్ పాయసం తింటూ.

''కాదు సురేష్! నాకు కెనడాలో మంచి ఉద్యోగం వచ్చింది. వచ్చేవారంలో వెళ్తున్నాను. నేను సెటిలయ్యాక కమల, బాబు వస్తారు'' అన్నాడు శివానంద్ చిరునవ్వుతో..

ఖంగుతిన్నాడు సురేష్.

చిన్నప్పటి నుంచి అందరితో కలివిడిగా ఉంటూ ఎవరికి ఏ సహాయం కావల్సినా చేస్తూ అందరి ఆదరాభిమానాలకు పాత్రుడైన శివానంద్ అంటే తనకు అక్కసు. 'గొప్ప కోసం అడిగినవాళ్లకు, అడగనివాళ్లకు సాయం చేస్తూ టైము వేస్టు చేసుకుంటున్నాడు' అనేవాడు తన కున్న కొద్దిమంది స్నేహితులతో. స్థిరంగా కూర్చుని చదివినట్లు కనబడకపోయినా ఎప్పుడూ తన కంటే ఎక్కువ మార్కులు తెచ్చుకునే శివానంద్ అంటే తనకు ఈర్ష్య. ఉద్యోగంలో అతన్ని వెనక్కి నెట్టాక కాని తనకు తృప్తి కలుగలేదు. కానీ ఏమైంది? తాత్కాలికంగా ఇబ్బందులు పడినా తన ఉద్యోగం కంటే మంచి ఉద్యోగం తెచ్చుకొని విదేశాలకు రెక్కలు కట్టుకొని ఎగిరివెళ్లిపోతున్నాడు. శివానంద్ తన కంటే సమర్థుడని తన మనసుకు తెలుసు.

అతను చేసే మంచి పనులకు వికృతమైన అర్థాలు కల్పించి హేళన చేస్తూ మాట్లాడినా అతను స్నేహితులంటే ప్రాణం పెడతాడని, ఉపకార బుద్ధి ఉన్న వాడని తనకు తెలియని విషయం కాదు. అసూయతో తను అంటీముట్టనట్లు ప్రవర్తించినా పట్టించుకోకుండా ఉమను నిస్సహాయ పరిస్థితిలో ఆదుకున్న శివానంద్ మంచి మనసున్న గొప్పవాడు. ఉన్నతమైన అతని వ్యక్తిత్వం ముందు తను మరుగుజ్జులాంటి వాడు. ఎప్పుడైనా అతని కంటే తను ఓ మెట్టు కిందే!

''ఏమిటాలోచిస్తున్నావు సురేష్? ఉన్నట్లుండి సైలెంటు అయిపోయావేం?'' శివానంద్ ప్రశ్న విని ఉలిక్కిపడ్డాడు సురేష్. గబగబా పాయసం తినటం పూర్తి చేసి కప్పుని టీపాయ్ మీద పెట్టాడు.

''కంగ్రాట్స్రా శివా! వస్తాను'' గొణిగినట్లుగా చెప్పేసి ఇంకొక్క క్షణం కూడా అక్కడ నిలబడలేనట్లు బైటకు నడిచాడు సురేష్.

☆

**చోకర్ బాలీ చిత్రంతో తనకి బాలీవుడ్లో మంచి రోజులు వస్తాయంటోంది అందాలభామ రైమాసేన్. 'ఈ చిత్రంలో నా పాత్ర చాలా డిఫరెంట్గా ఉంటుంది. డిజైనర్ డ్రెస్సులు ధరించి చెట్ల వెంట, పుట్టల వెంట తిరిగే అమ్మాయిగా కన్పిస్తానీ చిత్రంలో. నా సినిమాలన్నింటి లోకి ఈ చిత్రం గొప్ప పేరు తెస్తుంది. ఆ క్రెడిట్ అంతా దర్శకులు రితుపర్ణ్ ఘోష్కే దక్కుతుంది. నా మనస్సాక్షి ఆదేశాల మేరకే నేనీ చిత్రంలో నటించాను' అంటోంది రైమా. అన్నట్టు ఈ చిత్రంలో తన నటనకి మిక్కిలి ప్రశంసలు లభిస్తాయన్న ఆశాభావంతో ఉందీమె. అగ్రశ్రేణి నటి ఐశ్వర్యారాయ్తో కలిసి నటిస్తున్నా తానేమీ ఇబ్బంది పడలేదంటోంది.**

